ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

విద్యాలయాల్లో ఉత్సాహంగా క్విజ్, వక్తృత్వ పోటీలు • ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

నగరంలోని అల్ఫోర్స్ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న చైర్మన్ నరేందర్ రెడ్డి

రామడుగు మండలం గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మండల విద్యాధికారి వేణుకుమార్

హుజూరాబాద్ రూరల్: తుమ్మనపల్లి ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థిని

కమాన్‌చౌరస్తా/కొత్తపల్లి/ సైదాపూర్/ హుజూరాబాద్ రూరల్/హుజూరాబాద్‌టౌన్/గంగాధర/ మానకొండూర్ /మానకొండూర్ రూరల్/ తిమ్మాపూర్/ చొప్పదండి/ శంకరపట్నం/ చిగురుమామిడి/ రామడుగు/ కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 28: నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేసిన కృత్యాలను ప్రదర్శించారు. క్విజ్, వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్‌లో నిర్వహించిన వేడుకలకు, ముఖ్య అతిథిగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంకమ్మతోట, భగత్‌నగర్‌లోని సిద్ధార్థ పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాలను విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి ప్రారంభించారు. బ్లూబెల్స్ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలను విద్యాసంస్థ పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీతా మనోహర్ రెడ్డి పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అలాగే, జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలను జిల్లా సైన్స్ అధికారి జయపాల్‌రెడ్డి పరిశీలించారు. ఇక్కడ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పారమిత పాఠశాలలో సైన్స్ డే వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్‌రావు ప్రారంభించి, విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ముకరంపురలోని వాణీనికేతన్ ఇంగ్లిషు మీడియం పాఠశాల, మానేరు విద్యా సంస్థలు, కొత్తపల్లి మండలంలోని ఆనీఫ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల, నీనోస్ బ్లాక్ పాఠశాలలో విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆయా పాఠశాలల చైర్మన్లు, డైరెక్టర్లు కడారి అనంతరెడ్డి, డా. పి. ఫాతిమారెడ్డి, రేణుక, కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లిలోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థులు సుమారు 250 ప్రయోగాలు ప్రదర్శించగా, చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ దూడల నరేశ్, అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌చార్జి చిదురాల శ్రావణి రెడ్డి, స్టాఫ్ ఇన్‌చార్జి శరత్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎన్ హనుమకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై, ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి అభినందించారు. విజేతలకు బహుమతులు అందించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నిత్యజీవితంలో సైన్స్' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లి జడ్పీహెచ్ఎస్, గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల, మానకొండూర్ మండల కేంద్రంలోని చాణక్య ఇంగ్లిష్ మీడియం స్కూల్, మానకొండూర్ మండలం పచ్చునూర్‌లోని జడ్పీహెచ్ఎస్, చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్, శంకరపట్నం మండలంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల, వెంకటేశ్వర పల్లె ప్రైమరీ స్కూల్, చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్, తిమ్మాపూర్‌లోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల గురుకులం, కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. రామడుగు మండలం గోపాల్‌రావుపేట జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు ముగ్గుల రూపంలో వేసిన సామాన్య, భౌతికశాస్త్రాల్లోని పలు చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సైన్స్ డే వేడుకల్లో ఎంఈవో అంబటి వేణుకుమార్ పాల్గొని, సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని విన్నర్స్ విద్యాలయంలో పలువురు విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో విన్నర్స్ విద్యాలయం కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్ గౌడ్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని కోరా జాన్సన్ స్కూల్‌లో ప్రదర్శన పరిశీలిస్తున్న జిల్లా సైన్స్ అధికారి జయపాల్‌రెడ్డి



సెయింట్ జార్జ్ సీబీఎస్ఈ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ప్రారంభిస్తున్న విద్యా సంస్థల అభినేత డా. పి. ఫాతిమారెడ్డి

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హామీల అమలుపై సర్కారును నిలదీయాలి

- నా గెలుపునకు కష్టపడ్డ ప్రతి కార్యకర్త ఎమ్మెల్యేనే
- రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించుకుంటా
- త్వరలో నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తా
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 28: ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని, హామీల అమలుపై ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గానికి తానొక్కడినే ఎమ్మెల్యే కాదని, తన గెలుపునకు కష్టపడిన ప్రతి కార్యకర్త ఎమ్మెల్యేనేనని చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ హుజూరాబాద్ మండల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టినా హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేదే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, తెచ్చిన పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ నెల 10వ తేదీలోగా అన్ని గ్రామాల్లో పార్టీ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే ప్రతి ఎన్నికలో బీఆర్ఎస్ గెలిచి తీరుతుందని, పోటీ చేసే వారిని గెలిపించుకునే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు అధైర్యపడొద్దని, తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. కార్యకర్తలతో పాటు నియోజకవర్గ ప్రజలకు సమస్యలుంటే తనను ఫోన్లో సంప్రదిస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నియోజకవర్గ ప్రజలందరితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానని చెప్పారు. వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్య, హుజూరాబాద్ పీఏసీఎస్ చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన మాజీ మంత్రి గంగుల

కరాటేలో బ్లాక్‌బెల్ట్ సాధించిన మహ్మద్ సజ్జాద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే గంగుల

కొత్తపల్లి, ఫిబ్రవరి 28 : ఇటీవల బెంగళూరులో జరిగిన ఆల్ ఇండియా బాడీబిల్డింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన కరీంనగర్ నగరానికి చెందిన షేక్ జియా హుస్సేన్ జూనియర్ మిస్టర్ ఇండియా టైటిల్ గెల్చుకున్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లో జరిగిన ఆల్‌ఇండియా కరాటే పోటీల్లో కరీంనగర్ నగరానికి చెందిన మహ్మద్ సజ్జాద్ బ్లాక్‌బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా వారు నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్‌ను మర్యాదపూర్వకంగా కలువగా, శాలువాలతో సత్కరించి మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మీర్ షౌకత్ అలీ, మాజీ కార్పొరేటర్లు వాల రమణారావు, దిండిగాల మహేశ్, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాయకులు గందె మహేశ్, కర్ర సూర్యశేఖర్, ఆసిమ్ తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్రం'

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 28: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ ఆరోపించారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటించి, పేద ప్రజలకు కొర్రీ పెట్టిందని ఆరోపించారు. సెమినార్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి, కార్యదర్శి ఎడ్ల రమేశ్, రైతు సంఘం అధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి, నాయకులు సంపత్, రమేశ్, శ్రీనివాస్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చొప్పదండి, ఫిబ్రవరి 28: రాగంపేట అనుబంధ గ్రామం బీరం రాజయ్య పల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి పాముకాటుతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్లారెడ్డి పొలం పనులకు వెళ్లి పాముకాటుతో మృతి చెందడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, నాయకుడు గంట్ల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రధాన కార్యదర్శిగా రౌతు కొమురయ్య

శంకరపట్నం, ఫిబ్రవరి 28: ఆల్ ఇండియా బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ, ఎస్‌టీ, మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన రౌతు కొమురయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం తెలంగాణ రాష్ట్ర శాశ్వత అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ, పూలే, అంబేద్కర్, కొమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు.

పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

శంకరపట్నం, ఫిబ్రవరి 28: మండలంలోని పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలను పంపిణీ చేశారు. ఎంఈవో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఓం శాంతి ఏజెన్సీ ద్వారా మండలంలోని 29 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలు అందజేశారు.

PUBLIC NOTICE

All the general public, Banks and Financial Institutions are hereby informed that **1. Dr. Vemula Chandra Sekhar** S/o. Mr. V. Laxminarayana & **2. Dr. Vemula Archana** W/o. Dr. Vemula Chandra Sekhar are proposing to mortgage the below mentioned property with my client **AXIS Bank Limited.,** having one of it's office at Ranigunj, Hyderabad in order to avail a loan facility. It is represented that, earlier they have mortgaged the said property with **IDBI Bank** and deposited all their originalTitle documents relating to the said property, who in turn deposited in the safe custody of **Stock Holding Corporation of India** Limited., having its office at Mumbai, where all the original documents were completely burnt/destroyed in a fire accident that took place on 11.12.2017 and thus, they are unable to give the custody of any of their original title documents to **AXIS Bank Limited.** Further, in proof of the same a Letter issued by IDBI Bank confirming the loss of documents in the fire accident at **SHCIL** was also furnished. Therefore, this notice is caused calling for any claims, objections whatsoever from the Banks, Financial Institutions or Private Parties etc, for mortgaging the said property in favor of my client AXIS Bank Limited. In the event of any such claims/objections etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within (7) Seven days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage treating that the property is free from all kinds of mortgages, charges or liens and no clams, objections, disputes whatsoever on the said property.

DETAILS OF THE DOCUMENTS

Registered Sale deeds executed in favour of Dr. Vemula Chandra Sekhar & Dr. Vemula Archana (1) Doc. No: 2547/2009 Dated 23.04.2009 (3) Doc. No: 2549/2009 Dated 23.04.2009 (2) Doc. No: 2548/2009 Dated 23.04.2009 (4) Doc. No: 6379/2010 Dated 29.07.2010

SCHEDULE OF PROPERTY

All that the building premises bearing No.3-3-148/1, known as "Aditya Care Hospitals" constructed in an extent of 726.0 Sq.yards or 663.85 Sq.meters out of Sy.Nos. 1431, 1432, 1438 and 1439 situated Beside Government Hospital, Sawaran Street, Karimnagar City, within the limits of Karimnagar City Municipal Corporation., and bounded by: North: Land of others, South: Land of Ch. Rajini Priya & Dr. Ramana Chary, East: H.No.3-3-100 of M.A. Haq, West: 30' Wide Road.

Sd/- **K. RAJA GOPAL REDDY & ASSOCIATE ADVOCATES**
Flat No: 105, Sai Swaroop Apartments, Lane Beside: Hotel Central Park, Near Old MLA Quarters, Huderguda, HYDERABAD- 29.
Mobile No: 9866313940, 9000763973

స్ట్రాంగ్ రూముకు చేరిన బ్యాలెట్ బాక్సులు

- పటిష్ట బందోబస్తు.. పోలీసుల పహారా
- పరిశీలించిన ఆర్‌వో, ఎన్నికల పరిశీలకులు

కలెక్టరేట్, ఫిబ్రవరి 28: కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులు శుక్రవారం తెల్లవారుజాము వరకు స్ట్రాంగ్ రూముకు చేరాయి. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల నుంచి వీటిని పటిష్టమైన బందోబస్తు మధ్య ఎన్నికల సిబ్బంది జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన భద్రతా గదికి తరలించారు. జిల్లాల వారీగా పంపిన బాక్సులు, పోలింగ్ అనంతరం తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చిన బాక్సుల వివరాలు సరిచూసుకుని, వాటన్నిటిని భద్రపరిచారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలిలోని పట్టభద్రులు, ఉపాధ్యాయుల స్థానాలకు ఎన్నికలు జరుగగా, ఈరెండింటి బ్యాలెట్ బాక్సులు వేర్వేరుగా భద్రపరిచారు. ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా అవసరమైన ఫైర్‌సేఫ్టీ జాగ్రత్తలు తీసుకున్నారు. రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతితో పాటు ఎన్నికల పరిశీలకులు బెన్హర్‌మహేశ్ దత్ ఎక్కా, బుద్ధ ప్రకాశ్ జ్యోతి బ్యాలెట్ బాక్సుల భద్రతను పరిశీలించారు. వీరి సమక్షంలో ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్‌రూమ్ సీల్ వేశారు. అనంతరం ఆర్‌వో పమేలా సత్పతి మాట్లాడుతూ, గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారు జామువరకు వివిధ జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను ఎన్నికల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చినట్లు తెలిపారు. ఎన్నికల అధికారులు, పలు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సహకారంతో మండలి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు పేర్కొన్నారు. ఈనెల 3న మొదలయ్యే లెక్కింపు ప్రక్రియ కూడా సజావుగా సాగేందుకు వీలుగా అందరూ సహకరించాలని కోరారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఓట్లు లెక్కించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 8 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఫైర్‌సేఫ్టీ విధానాన్ని ప్రతి రోజు అధికారులు పర్యవేక్షిస్తారని, అలాగే స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు, రౌండ్ ద క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందన్నారు.

8న జాతీయ లోక్ అదాలత్

న్యాయమూర్తి వెంకటేశ్

కోర్టుచౌరస్తా, ఫిబ్రవరి 28: జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో ఈ నెల 8న జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన 3120 కేసులు గుర్తించి, వాటిలోని 1080 కేసుల్లో కక్షిదారులకు నోటీసులు పంపించినట్లు తెలిపారు. సివిల్ కేసులు 489 గుర్తించి, వాటిల్లో అందరికీ నోటీసులు పంపినట్లు చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఆ రోజు లోక్ అదాలత్‌లకు హాజరై, వారిపై కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

పద్మశాలీల మహాసభ విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 28: పద్మశాలీల హక్కుల సాధన కోసం ఈ నెల 9న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహిస్తున్న పద్మశాలీల మహాసభను విజయవంతం చేయాలని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీ పిలుపునిచ్చారు. నగరంలోని పద్మశాలీ ట్రస్టు భవనంలో శుక్రవారం నిర్వహించిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 17వ అఖిల భారత పద్మశాలీ మహాసభకు ఉమ్మడి జిల్లాలోని పద్మశాలీ కులస్తులు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. అనంతరం మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో అఖిల భారత పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు వాసాల రమేశ్, అధ్యక్షుడు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి అల్స భద్రయ్య, తెలంగాణ ప్రాంత మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాశ్, పట్టణాధ్యక్షుడు గడ్డం శ్రీరాములు, ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

దారుసలాంలో బెలూన్ల ఎగురవేత

కలెక్టరేట్, ఫిబ్రవరి 28 : నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాంలో పార్టీ నాయకుల చిత్రాలు కలిగి ఉన్న బెలూన్లను ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రీ శుక్రవారం ఎగురవేశారు. ఆపార్టీ 67వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా పార్టీ ఆవిర్భావం రోజున బెలూన్లు ఎగురవేయడం నగర శాఖ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ నిబద్ధతకు దర్పణం పడుతున్నదన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు యూనుస్, సయ్యద్ గౌస్, మొహినుద్దీన్, గాలీబ్, పహీం, సాకీర్‌నహ్లి, అబ్దుల్లాఖాన్, షకీలొద్దీన్, తబ్రేజ్, తన్వీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పెన్షనర్ల హామీలు అమలు చేయాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 28 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు పెన్షనర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఆసంఘ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి పెన్షనర్ల సమావేశంలో మాట్లాడారు. గతేడాది ఏప్రిల్ నెల నుంచి ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వోద్యోగులకు ఇప్పటి వరకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. వెంటనే కొత్త పీఆర్సీ ప్రకటిస్తూ, గతేడాది జూలై నెల నుంచే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను కూడా సత్వరమే మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో వరుస ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘ గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారితో పాటు పలువురు సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 28 : రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు చిట్యాల రాజు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ ఎస్‌యూ నాయకులు వినోద్, శివ, మధుకర్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ అరికట్టాలి

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 28 : నారాయణ, శ్రీ చైతన్య, ఇతర కార్పొరేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఐఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్ మల్లికార్జున్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ముందస్తు అడ్మిషన్స్ చేపడుతున్న ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, మచ్చ అభిషేక్, అక్షయ్ కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

'కార్యదర్శిపై డీఎల్‌పీవోకు ఫిర్యాదు'

వీణవంక, ఫిబ్రవరి 28: హిమ్మత్‌నగర్ గ్రామంలో 2019 నుంచి 2024 వరకు పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన రామగిరి హరీశ్ అవకతవకలకు పాల్పడినట్లు మ్యాకల సమ్మయ్య సింగిల్‌విండో మాజీ చైర్మన్ మ్యాకల సమ్మయ్య హుజూరాబాద్ డీఎల్‌పీవోకు ఫిర్యాదు చేశారు. ఇండ్ల నిర్మాణ పర్మిషన్స్, నూతన పెన్షన్‌ల మంజూరు కోసమని 21 మంది నుంచి రూ.1.80 లక్షలు వసూలు చేసి, అవకతవకలకు పాల్పడ్డాడని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు మ్యాకల సమ్మయ్య తెలిపారు.

కార్మికుల శ్రమ దోపిడీని నివారించాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 28: రాష్ట్రంలో కార్మికుల శ్రమ దోపిడీని నివారించాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వలస కార్మికులతో స్థాని